# పోరూరి వంశస్థుల సమావేశం

**మల్కాజిగిరి:** శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలోని ప్రముఖ కవివరేణ్యుల అష్ట దిగ్గాజాలల్లో ఒకరైన ముక్కు తిమ్మన వంశానికి చెందిన పోరూరి వంశస్థులు శనివారం మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని శంకర విద్యా పీఠంలో సమావేశమయ్యారు. తమ వంశ వృక్షానికి చెంది పలు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు ఒకచోట కలుసుకుని క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారందరు కలిసి రూ.3 లక్షల మొత్తాన్ని అంగీరస ఛారిటబుల్ ట్రస్టుకు కుర్తాళం పీఠాధిపతి ద్వారా అంద చేశారు. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి లక్ష్మీ పోరూరి తమ వంశానికి చెందిన వ్యక్తిగా వారు తెలిపారు. మంచి క్రీడాకారిణిగా రాణిస్తూ వంశానికి కీర్తి ప్రతిష్టలను అందిస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కలుసుకున్న వారు అందరికి కుర్తాళం పీఠాధిపతి తమ ఆశీస్సులను అందించారు.

ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి గౌతంనగర్ డివిజన్ నుంచి

### అంగీరస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నగదు పురస్కారం



విద్యార్థినికి నగదు పురస్కారాన్ని అందజేస్తున్న రామకృష్ణారావు

**రామంతాపూర్ :** మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని శంకరమఠంలో ఆదివారం అంగీరస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ డీజీపీ డీపీఎల్ఎన్ రామకృష్ణారావు మాట్లాడుతూ అంగీరస ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయమన్నారు. అదే విధంగా ప్రతిభా పాటవాలు ఉండి చదువుకోలేని పేద విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం తనవంతు చేయూతను అందిస్తానని ఆయన హామి ఇచ్చారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకుడు పోరూరి నరేన్ మాట్లాడుతూ దేశ విదేశాలలో గల పోరూరి వంశస్థులందరి సహకారంతో గత మూడు సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మహోత్తర కార్యక్రమాన్ని ప్రతి ఏటా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సుబ్బారావు, వేణుగోపాల్, సీతారామారావు, శ్రీరామ మురళీకృష్ణ, మారుతి కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలుసుకున్న పోరూరి కుటుంబ సభ్యులు



ఆనంద్‌బాగ్‌లో కలుసుకున్న పోరూరి కుటుంబీకులు

**మల్కాజిగిరి:** ఒకే ఇంటి పేరుతో అనేక ప్రాంతాల్లో నివసిస్తున్న వారు మల్కాజిగిరిలో ఆదివారం కలుసుకున్నారు. దేశం నలుమూలలా జీవిస్తున్న వారంతా ప్రతి ఏటా ఒక చోట కలుసుకోవాలని నిర్ణయించుకుని ఏడేళ్లుగా ఇలా కలుసుకుంటున్నారు. ఆనంద్‌బాగ్‌లోని శంకర విద్యాపీఠంలో పోరూరి ఇంటి పేరున్న దాదాపు 50 కుటుంబాల సభ్యులు కలుసుకున్నారు. ఎవరు ఎవరికి ఏ వరుస అవుతారో, వారిని ఏ బంధుత్వంతో పిలవాలో పిల్లలు పెద్దల నుంచి తెలుసుకున్నారు. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి పోరూరి లక్ష్మీ ఈ కుటుంబానికి చెందిన వారే. అమెరికాలో నివసించే ఈ కుటుంబం మంచి పేరు తెచ్చుకుంది. ఆమె వింబుల్డన్ క్రీడాకారిణి. ఆమె తండ్రి సీతారామారావు ఆర్మీలో మంచి వైద్యులు. సురేశ్ కుమార్ ఐటీ రంగ నిపుణులు. ఇలా అనేక మంది ప్రముఖులు దీనిలో ఉన్నారు. వీరందరూ అంగీరస చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసుకుని ప్రతి ఏటా 30 మంది పేద విద్యార్థులకు రూ. లక్ష వరకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఆదివారం జరిగిన కలయికకు ఒంగోలు నుంచి 88 ఏళ్ల లక్ష్మీ నర్సయ్య ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా పోరూరి సురేశ్‌కుమార్ మాట్లాడుతూ తమ ఇంటి పేరుతో దాదాపు 400 మంది ఉన్నారని తెలిపారు. తమ ఇంటిపేరున్నవారు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలు, ముంబయి, పుణె, అమెరికా తదితర ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు.

## కుంగ్‌ఫూలో

**అల్వాల్:** ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి పోటీల్లో అల్వాల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆదివారం నగరంలోని ఫలక్‌నుమాలో గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఈ పోటీలను నిర్వహించారు. బ్రూస్

# Social media helps Poruri family track lineage

**METRO NEWS**/HYDERABAD

While socialising in social media is often regarded as an unproductive activity, it is different in the case of Poruri family, as they are trying to track their lineage on a daily basis via social media and internet.

Hailing from the ancestry of Mukku Timamana, who was one of the ashta diggaja's of Vijayanagaram Emperor Sri Krishna Devaraya, the Poruri lineage has a great legacy, says Poruri Suren Kumar, who is a senior official in a software company.

Using his computer skills and his dream of tracing the family roots, Suren has been successful in identifying at least 550 members of their clan during the past seven years. He says that communication and socialising with people was the only dynamic resource that has helped him trace nearly 150 families who are now spread across the world.



Determined to make contact with even more distant relatives, Suren has been searching social media and internet for people with the surname 'Poruri'. He said that most of the people were identified by their surnames and the gothra of Angeerasa.

He says that being a techie, he learnt to institutionalise his family lineage. "So I launched an online portal, www.poruri.com, through which many families residing in several countries have been identified. Monitoring Facebook and internet has become his daily activity to look out for the members," he said.

Explaining that Mukku Timanna was a great poet and one of the astha diggajas in Vijayanagaram Empire, Suren said that through socialising, a family tree had been created that was aiding him to explore for other members of the family.

"Coming from the clan of poets and educationists, many of the families have now shifted their fields to engineering and chartered accountancy. In a bid to ensure that none of the family members worry from financial constraints, we have started a charitable trust that has been rendering support to the disadvantaged," he added.

Suren said that this trust had offered scholarships to at least 12 students in the past and it would be further enhanced to support more number of students.

# ఉల్లాసం.. ఉత్సాహం

- ఒక్కచోట చేరిన 'పోరూరి' వారి కుటుంబాలు
- ఆడిపాడి సందడి
- ఏడాదికోసారి గెట్ టుగెదర్
- సామాజిక సేవలోనూ ముందుకు
- ప్రపంచంలో ఉన్నవారంతా ఒక్కచోట చేరాలన్న సంకల్పం



గెట్ టుగెదర్‌లో పాల్గొన్న పోరూరి వారి కుటుంబ సభ్యులు

మల్కాజిగిరి: వారంతా వేర్వేరు కుటుంబాలకు చెందిన వారైనా ఇంటి పేరు మాత్రం ఒక్కటే. 'పోరూరి' ఇంటి పేరు గల వారంతా ఏడాదికోసారి ఓ చోట చేరి సందడి చేస్తుంటారు. అలాగే ఈసారి కూడా కలిసి సంబరాలు చేసుకున్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని శంకర మఠం (కనకరాజుతోట)లో గెట్ టుగెదర్ సందర్భంగా అంతా ఒక్కచోట చేరారు. చిన్నా, పెద్ద అంతా కలిసి ఆడిపాడి సందడి చేశారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. యూఎస్‌ఏలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన పోరూరి సురేన్‌కుమార్ 2008 నుంచి గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈసారి నగరానికి వచ్చి మల్కాజిగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తనతోపాటు దేశంలోని ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన 70 కుటుంబాలకు చెందిన వారు విచ్చేసినట్టు సురేన్‌కుమార్ తెలిపారు. దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పోరూరి పేరున్న కుటుంబాలు 450కిపైగా ఉన్నాయన్నారు. అందులో 250 కుటుంబాల వివరాలు సేకరించినట్టు తెలిపారు. వారిలో ప్రముఖ క్రీడాకారులు లక్ష్మి పోరూరి, మౌనిక పోరూరి తదితరులు ఉన్నారన్నారు. తమ ఇంటిపేరుతో ప్రపంచంలో ఉన్న వారమంతా ఇలా ఒకరోజు ఓ చోట చేరి ఆనందంగా గడపాలన్నది తమ సంకల్పమని ఆయన తెలిపారు. అంతేకాదు సమాజానికి సేవ చేయాలన్న ఆలోచనతో రెండేళ్ల క్రితం 'అంగీరస చారిటబుల్ ట్రస్ట్' ఏర్పాటు చేశామన్నారు.

చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఈ ట్రస్ట్ ద్వారా చేయూతనందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులకు రిటైర్డ్ పోలీస్ అధికారి డీవీఎల్ఎన్ రామకృష్ణారావు చేతుల మీదుగా నగదు పారితోషకాన్ని అందించినట్టు తెలిపారు.